ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5 వరంగల్
ఆదివారం 28 జూలై 2024

Sunday SPECIAL

# టీచర్లూ.. సెల్యూట్






- తాము పనిచేసే సర్కారు బడిలోనే తమ పిల్లలకు చదువులు
- ప్రైవేటు స్కూళ్లు వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దంటున్న పలువురు గురువులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయులు
- గవర్నమెంట్ బడుల్లోనే మెరుగైన బోధన, సౌకర్యాలున్నాయంటూ కితాబు

7

ఇప్పుడంతా 'కార్పొరేట్' యుగం. చదువుల నుంచి కొలువుల వరకూ అందరూ కార్పొరేట్ సంస్థలవైపే మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యావ్యవస్థపై తల్లిదండ్రులు కూడా అంతగా ఆసక్తి చూపడం లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు సైతం కష్టాలు పడైనా.. అప్పులు చేసైనా.. తమ పిల్లలను ప్రముఖ నగరాలు, పట్టణాల్లోని కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తుంటే.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం.. తమ పిల్లలకు తాము పనిచేసే ప్రభుత్వ బడుల్లోనే చదువు చెప్పిస్తున్నారు. పెద్దపెద్ద కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువు చెప్పించే స్థోమత ఉన్నా.. సర్కారు స్కూళ్లలోనూ మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని, నాణ్యమైన విద్యాబోధన అందుతోందని, ప్రైవేట్, కార్పొరేట్ తరహాలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులున్నారని, ఇంగ్లీష్ మీడియం బోధన కూడా మెరుగ్గానే ఉంటోందని కితాబిస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో కొలువులు చేసి.. ప్రజాధనాన్ని వేతనంగా తీసుకోవడమే కాదు.. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగించేలా తమ పిల్లలకు సర్కారు చదువు చెప్పిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

# ఆయారే.. ఎల్‌ఆర్‌ఎస్!




హనుమకొండ, జులై 27 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేని ప్లాట్లు, లే అవుట్‌ల క్రమబద్ధీకరణ కోసం నిరీక్షిస్తున్న దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. నాలుగేళ్ల తర్వాత లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్) దరఖాస్తులకు ఎట్టకేలకు పరిష్కారం లభించనున్నది. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ప్రతీ జిల్లాకు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటంతో ఈ దిశగా కదలిక మొదలైంది. ఇన్నాళ్లు మూలపడిన దరఖాస్తుల బూజు దులుపుతున్నారు. మున్సిపాలిటీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన అధికారులతో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక బృందాలు దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నాయి. కొత్త ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రత్యేక బృందాలు వీటిని కూడా పరిశీలించి పరిష్కరించింది. కొత్త దరఖాస్తులకు కూడా అవకాశం ఇచ్చినందుకు లే అవుట్ కాని భూములు కొన్న యజమానుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. వారు కూడా దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ సారైనా ఎల్‌ఆర్‌ఎస్ ఇబ్బందులు తొలగిపోతాయని దరఖాస్తుదారులు ఆశిస్తున్నారు.

### ఆశపడి కొంటే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రియల్ వ్యాపారులు లే అవుట్‌లు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ విచ్చలవిడిగా అక్రమ లే అవుట్‌లు చేశారు. ఈ క్రమంలో తక్కువ ధరకు ప్లాట్లు వస్తున్నాయనే ఆశతో వేలాది మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. అయితే అక్రమ లేఅవుట్లలోని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడంతో పాటు నిబంధనల అమలుకు కఠినంగా వ్యవహరిస్తున్న క్రమంలో ప్లాట్ల యజమానులు తమ దయనీయ స్థితిని సర్కారు దృష్టికి తీసుకువచ్చారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. 2015 అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఎల్‌ఆర్‌ఎస్ పథకంను తెచ్చింది. లేఅవుట్ క్రమబద్ధీకరణకు దరఖాస్తులను ఆహ్వానించింది. లే అవుట్ క్రమబద్ధీకరణకు రూ.10వేల చొప్పున చెల్లించి దరఖాస్తులు దాఖలు చేశారు. ఈ విషయంలో కొందరు కోర్టుకు వెళ్లడంతో ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ నిలిచిపోయింది. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు చేసుకున్నవారికి భవన నిర్మాణ అనుమతుల్లో కొంత వెసులుబాటు కల్పించినా క్రమబద్ధీకరణ జరగలేదు. తర్వాత 2020 ఆగస్టులో మరో జీవో తీసుకొచ్చింది. ఇందులో ప్లాట్లకు సంబంధించి రూ.వెయ్యి చొప్పున వసూలు చేసేందుకు అవకాశం కల్పించింది. అది కూడా జరగకపోవడంతో 2022 తర్వాత మరో జీవో ద్వారా వెసులుబాటు కల్పించింది. క్రమబద్ధీకరణకు స్థలం విలువ లెక్కింపునకు ప్రభుత్వం శ్లాబులవారీగా కూడా ధరలు నిర్ణయించింది. ఆ మేరకు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. అయినా అమలు కాలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌కు అనుమతి ఇవ్వడంతో లేఅవుట్లు లేని ప్లాట్ల యజమానుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

### భారీగా సమకూరునున్న ఆదాయం

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారంతో ప్రస్తుతం నిధుల లేమితో కూనారిల్లుతున్న కార్పొరేషన్, పురపాలక సంఘాలు, పంచాయతీలకు భారీగా ఆదాయం సమకూరనున్నది. అయితే ఇదే స్థాయిలో ప్రజలపై ఆర్థిక భారం పడనున్నది. అనుమతి లేని ప్లాట్ల క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేస్తున్న సమయంలో ప్లాట్ మార్కెట్ విలువలో 14 శాతం రుసుము వసూలు చేస్తారు. ఇది తమకు పెనుభారంగా మారుతుందని దరఖాస్తుదారుల పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఎల్‌ఆర్‌ఎస్ వసూలు చేసే రుసుము ప్లాట్లు కొనుగోలు చేసిన రేటు కన్నా అనేక రెట్లు అధికమవుతుందని చెబుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పెద్దగా దాఖలుకానట్లు సమాచారం. ప్రభుత్వం కూడా పట్టణ ప్రాంతాల్లో వచ్చే ఆదాయ మార్గాలపైనే దృష్టి సారించింది.

- నాన్ లేఅవుట్ దరఖాస్తులకు చాన్స్
- అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం
- నాలుగేళ్ల నిరీక్షణకు పడనున్న తెర
- దరఖాస్తుల పరిశీలనకు జిల్లాకో ప్రత్యేక బృందం
- కొత్త దరఖాస్తులకూ అవకాశం
- పరిష్కారంలో పాత దరఖాస్తులకు ప్రాధాన్యత
- గతంలోనే శ్లాబుల వారీగా నిర్ణయమైన ధరలు

### 'కుడా'లో పెండింగ్ సంగతేమిటీ?

ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పథకం ప్రకటించిన కొత్తలో 2015లో దరఖాస్తులను స్వీకరించే అధికారాన్ని పట్టణాభివృద్ధి సంస్థలకు ఇచ్చింది. ఈ క్రమంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థకు సుమారు 25వేల దరఖాస్తులు అందాయి. అయితే సిబ్బంది కొరత కారణంతో దరఖాస్తుల పరిష్కారంలో తీవ్ర జాప్యానికి పాల్పడింది. సుమారు 19వేల దరఖాస్తులను అతికష్టం మీద పరిష్కరించగలిగింది. ఇప్పటికీ కుడా వద్ద ఆరువేలకుపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మరీ వాటి సంగతేమిటనే విషయంలో స్పష్టత లేదు.

### పెరిగిన శ్లాబులు

ఎల్‌ఆర్‌ఎస్ చార్జీలు తగ్గిస్తూ 2020లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు గజం ధర ఆధారంగా క్రమబద్ధీకరణ కోసం చార్జీల శ్లాబుల సంఖ్యను పెంచింది. నిర్దేశించిన ఖాళీస్థలాలు, వదలని చోట్ల చెల్లించాల్సిన రుసుమును రిజిస్ట్రేషన్ సమయంలో సబ్‌రిజిస్ట్రార్ నిర్ణయించే ధరను ప్రాతిపదికగా చేసింది. ప్రత్యేకంగా నాలా చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రకటించింది. 2020లో జారీ చేసిన క్రమబద్ధీకరణ పథకం జీవో 131 ప్రకారం స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ అప్పట్లోనే ప్రారంభమైంది. ఈ మేరకు అనుమతులకు సంబంధించి ప్రభుత్వం నుంచి కమిషనర్లకు ఆదేశాలు అందాయి. అయితే పలు కారణాల వల్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు.

### 1.09 లక్షల దరఖాస్తులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 1,09,696 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు నాలుగేళ్లుగా అపరిష్కృతంగా ఉన్నాయి. గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీలో 99,221, వర్ధన్నపేట మునిసిపాలిటీలో 460, పరకాల మునిసిపాలిటీలో 3,194, నర్సంపేట పురపాలక సంఘంలో 5,421 దరఖాస్తులు దాఖలయ్యాయి. గ్రామ పంచాయతీలకు మరో 1,400 దరఖాస్తులు అందాయి. ప్రతీ దరఖాస్తుకు రుసుము కింద రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.10,83,10,000 ఆదాయం సమకూరింది. వరంగల్ కార్పొరేషన్‌లో మొత్తంగా 99,293 దరఖాస్తులు దాఖలయ్యాయి. వీటిలో 10,871 దరఖాస్తులను పరిశీలించారు. 1,084 దరఖాస్తులకు సంబంధించి సరైన పత్రాలు లేవంటూ షార్ట్‌ఫాల్ చూపించారు. 80 దరఖాస్తులను తిరస్కరించారు. 40 దరఖాస్తులను మాత్రమే ఆమోదించారు. 309 దరఖాస్తులకు ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లంపునకు నోటీసులు పంపారు. ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.9,92,93,000 వసూలు చేశారు. ఆమోదించిన దరఖాస్తులకు రూ.27,26,677 రుసుము చెల్లించాలని ఆదేశాలు పంపారు. వర్ధన్నపేట మున్సిపాలిటీకి అందిన 460 దరఖాస్తుల్లో 230 వరకు పరిశీలించారు. పరకాల మునిసిపాలిటీలో దాఖలైన 3,194 దరఖాస్తుల్లో కేవలం అయిదింటిని మాత్రమే పరిష్కరించారు. నర్సంపేట పురపాలికలో 5,421 దరఖాస్తులకు గాను 1,849 పరిశీలించారు. గ్రామపంచాయతీలో దాఖలైన 1,400 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల్లో ఏ ఒక్కటీ పరిష్కారానికి నోచుకోలేదు.



రైల్వేస్టేషన్ వద్ద ఉద్యమ కళాకారుల భిక్షాటన

## ఉద్యమ కళాకారుల భిక్షాటన

### నెలకు రు.20వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్

గిర్మాజిపేట, జూలై 27: తెలంగాణ ఉద్యమంలో సాంస్కృతిక యోధులుగా తమ కళారుపాలతో పనిచేసిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ సంక్షేమ సారథిలో ప్రభుత్వ ఉద్యోగం, వయస్సు పైబడిన కళాకారులకు నెలకు రూ.20వేల పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం వరంగల్‌లో వారు భిక్షాటన చేపట్టారు. సకల కళ సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం సుధాకర్‌ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు భిక్షాటన చేశారు. ఉద్యమంలో పాడిన పాటలతోపాటుగా తమ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, తమను ప్రభుత్వం ఆదుకోవాల్సిన పరిస్థితిని పాటల రూపంలో వివరించారు. వర్షంలోనూ భిక్షాటన చేశారు. సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలనుమమేకం చేయడానికి తమ ఆట, పాటలతో ఉద్యమానికి ఉపిరిలూదామన్నారు. రాష్ట్రం వచ్చినా కళాకారుల బతుకులు మారలేదని, పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వం కళాకారుల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. అర్హులైన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలివ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా కళాకారులకు ఉపాధి కల్పనకు రూ.10లక్షల వడ్డీలేని రుణాలివ్వాలని, వయస్సు మీరిన ఉద్యమ కళాకారులను స్వాతంత్ర్య సమరయోధుల తరహాలో నెలకు రూ.20వేలు పెన్షన్, ఇండ్లులేని కళాకారులకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వారసత్వ కళల సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె.రాజు, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు సురేందర్, కళాకారులు సునీల్, రమేష్, రజిత, రమా, రంగన్న, రవి, అశోక్, సదానందం, రవిరాజ్, రజనీకాంత్, కృష్ణంరాజు, అర్జున్, శివ పాల్గొన్నారు.

## డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలి



వరంగల్ క్రైం, జూలై 27: డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అధికారులు, సిబ్బందికి సూచించారు. కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న బ్లూకోల్ట్స్, పెట్రోకార్, పోలీసు అధికారులతో సీపీ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ.. బ్లూకోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలన్నారు. పెట్రోలింగ్ విధులే కాకుండా పోలీసు స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు సంబంధించి మందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. అలాగే కేడీలను, రౌడీషీటర్లను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. ప్రజలతో సన్నిహితంగా వ్యవహరిస్తూ పోలీసుశాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ఉంటాయన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు తిరుమల్, నందిరాంనాయక్, నర్సయ్య, భీంశర్మ, పార్థసారథి, జనార్ధన్‌రెడ్డి, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చింతచిగురు
## కిలో రూ.500



మట్టెవాడ, జూలై 27: చింత చిగురు పప్పు, చింత చిగురు మటన్, ఖీమా, చింత చిగురు రొయ్యల కర్రీ ఎంతో రుచిగా ఉంటుంది. ఈ మాసంలో ఎవరి నోట విన్న ఈ వంటకాల మాటే. చాలా మంది చిగురును చాలా కూరల్లో వేసి వండుతుంటారు. జూన్, జూలై మాసాల్లో చింత చిగురు అధికంగా లభిస్తుంది. నగరంలో చాలా తక్కువ చింత ఉండటంతో రూ. 500ధర పలుకుతోంది. గతంలో పైకా ఖర్చు లేకుండా చింత చిగురు లభించేది. ఎప్పుడు కావాలంటే అప్పుడే చింత చిగురు చెట్ల నుంచి నేరుగా కోసుకవచ్చి వండుకునే వారు. నగరంలోని మండిబజార్, హెడ్‌పోస్టాఫీస్, జేపీఎన్‌రోడ్డు, నర్సంపేట రోడ్డు, ఖిలావరంగల్ తదితర ప్రాంతాల్లో విక్రయిస్తుండగా, మంచి ధరపలుకుతోంది.

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 27: రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా డీఈవో డి.వాసంతి శనివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో పని చేస్తున్న అర్హత, ఆసక్తి గల ఉపాధ్యాయులు ఆగస్టు 3వరకు దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ఎంఈవోల ద్వారా ధ్రువీకరించుకొని దరఖాస్తులను డీఈవో సమర్పించాలని కోరారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

### కలెక్టర్ సత్యశారద

ఖానాపురం, జూలై 27: మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించి తమ కుటుంబాలను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. శనివారం మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లను పరిశీలించారు. వీరభద్ర బేకరిలో నిర్వహిస్తున్న పిండి వంటల కుటీర పరిశ్రమను పరిశీలించిన కలెక్టర్ పిండి వంటలను కొనుగోలు చేసి మొబైల్ ద్వారా ఫోన్ పే(యూపీఐ పేమెంట్) చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణ సహకారాన్ని స్వయం సహాయ సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు వృత్తిపరంగా, వ్యక్తిగతంగా అభివృద్ధిని సాధించాలన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఉపాధి హామీ కార్యాలయాన్ని సందర్శించి, వర్షంతో భవనం కురుస్తుండడంతో కార్యాలయాన్ని వేరే భవనంలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అశోక్ నగర్ గిరిజన సైనిక పాఠశాలను సందర్శించి వన మహోత్సవంలో నాటిన మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్డీవో కౌసల్యదేవి, ఎంపీడీవో భారతి, సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్, డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సైనిక్ స్కూల్‌లో మొక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్

## వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్



వరంగల్ కలెక్టరేట్, జూలై 27: ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సత్యశారద సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో దివ్యాంగులు, వృద్ధులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో 17దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఇందులో డీఆర్‌డీవో 11, పౌరసరఫరాల శాఖ 1, డీడబ్ల్యూ 2, సఖి 1, పోలీసు శాఖ 1, జిల్లా ఉపాధి కల్పన అధికారికి సంబంధించి 1 దరఖాస్తు సమర్పించినట్లు వివరించారు.సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి హైమావతి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కాళోజీ కళాక్షేత్రం పనుల పరిశీలన

వరంగల్ కార్పొరేషన్, జూలై 27: హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం పనులను కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. కాళోజీ కళాక్షేత్రం పనులు ఈనెల 31కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫినిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు.

# మేడారం పూజారి మృతికి మంత్రుల సంతాపం

మేడారం, జులై 27 : తాడ్వాయి మండలం మేడారం సారలమ్మ పూజారి కాక సంపత్ మృతికి రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క సంతాపం తెలిపారు. పూజారి కుటుంబం పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. అండగా ఉంటూ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆర్థిక ఇబ్బందులతో జీపీ కార్యదర్శి ఆత్మహత్య



వెంకటేష్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు



వెంకటేష్(ఫైల్)

తొర్రూరు, జూలై 27 : ఆర్థిక ఇబ్బందులతో గ్రామ పంచాయతీ కార్యదర్శి మృతి చెందిన ఘటన శనివారం తొర్రూరులో చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై జగదీష్ తెలిపిన ప్రకారం. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి చెందిన పేర్ల వెంకటేష్ (32) దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. కార్యదర్శుల వేతనాలు పెంచాలని కోరు తూ గతంలో సమ్మె చేసిన నేపథ్యంలో వేతనాలు రాకపోవడం, ఒకసారి విధుల నుంచి సస్పెండ్ కావడంతో మనోవేదనకు గురయ్యా డు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తీవ్రంగా ఉండడంతో సతమతమవుతున్నాడు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి వెళ్లి పట్టణ శివారులోని వ్యవసాయ బావిలో దూకి వెంకటేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది సాయంతో శవా న్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. మృతుడి భార్య పేర్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# టీచర్లూ.. సెల్యూట్

**తాము పనిచేసే సర్కారు బడిలోనే పిల్లలకూ చదువులు ● ఉమ్మడి జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న గురువులు**

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

ప్రభుత్వ బడిలో పాఠాలు చెప్పడమే కాదు... తమ పిల్లలను కూడా సర్కారు బడిలో చేర్పించి చదువులు చెప్పిస్తున్నారు కొందరు టీచర్లు. ప్రస్తుత పరిస్థితుల్లో నిరుపేదలు, మధ్యతరగతి వారు సైతం అప్పో సప్పో చేసి తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ బడులు, కళాశాలలకు పంపిస్తున్నారు. మరి ప్రభుత్వ ఉద్యోగులైతే.. మరింత పేరున్న సంస్థల్లో చదివిస్తున్నారు. అందులో ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో చాలా మంది తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పుతున్నారు. తమ పిల్లల చదువుల కోసమే అనేకమంది తమ సొంత ఊళ్లను వదిలి నగరాల్లో స్థిరపడిపోతున్నారు. అయితే సర్కారు విద్యావ్యవస్థ బలోపేతానికి తీసుకునే చర్యల్లో భాగంగా ఉపాధ్యాయులు ప్రతీఏటా బడిబాట కార్యక్రమాలతో గ్రామాల్లోకి వెళుతున్నారు. ఆ సమయంలో 'మీ పిల్లలనేమో ప్రైవేటుబడికి పంపుతారా? మా పిల్లలేమో సర్కారు బడికి పంపాలా?' అనే ప్రశ్నలు తల్లిదండ్రుల నుంచి ఎదురవుతున్నాయి. కానీ ఇలాంటి పరిస్థితుల్లో తమ పిల్లలను సర్కారు బడుల్లో చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులపై 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ప్రత్యేక కథనం.

### సకల సౌకర్యాల సర్కారు బడి...

ప్రభుత్వ బడిలో అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. బోధనలో నిష్ణాతులైన ఉపాధ్యాయులనే ప్రభుత్వం నియమిస్తుంది. దీంతోపాటు ప్రభుత్వం మన ఊరు.. మన బడి, మన బస్తీ- మన పాఠశాల, పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో అనేక పాఠశాలల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. విద్యార్థులకు పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కొన్నిచోట్ల ప్రభుత్వ బడుల్లో కూడా డిజిటల్ విద్యను అందిస్తున్నారు. ఉచితంగా స్కూల్ యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందిస్తుండటంతో చాలా ప్రాంతాల్లో ప్రైవేట్ నుంచి విద్యార్థులు ప్రభుత్వ బడికి మారేందుకు ఆసక్తి చూపుతున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేస్తోంది. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో డీఎడ్, బీఎడ్, ఎంఎడ్ తదితర ఉపాధ్యాయ శిక్షణ కోర్సులను పూర్తి చేసిన వారినే టీచర్లుగా నియమిస్తోంది. విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రణాళిక ప్రకారం పాఠాల బోధన జరుగుతోంది. దీంతో పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా పునరాలోచనలో పడ్డారు. తాము విద్యార్థులను బడిలో చేర్పించాలని ఇళ్ల వద్దకు వెళ్లినప్పుడు.. 'మీ పిల్లలను ప్రభుత్వ బడిలో ఎందుకు చేర్చరు..' అని తల్లిదండ్రుల నుంచి ఎదురైన ప్రశ్నలకు కొందరు సమాధానం ఇస్తున్నారు. తాము చెప్పే విద్యనే తమ పిల్లలకు కూడా అందించాలనే తాపత్రాయంతో ఉమ్మడి జిల్లాలోని చాలామంది టీచర్లు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివించే ఆర్థికస్థోమత ఉన్నా ప్రభుత్వం పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, కితాబివ్వడమేకాదు.. ప్రజల్లోనూ నమ్మకం కలిగించేలా తమ పిల్లలను సర్కారు బడిలో చదివిస్తున్నారు. అంతేకాకుండా ప్రైవేట్ బడిలో ఉండే ఇంగ్లీషు మీడియం సర్కారు బడిలో కూడా ఉండటంతో ఇతర పిల్లలను కూడా ప్రోత్సహిస్తూ సర్కారు బడిలో చదువుకునేలా కృషి చేస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.

## ఒత్తిడి లేని చదువు ప్రభుత్వ బడిలోనే..

'మేం 1వ తరగతి నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యనే అభ్యసించాం. ఏ ఒత్తిడి లేకుండా చదువుకుని ఉపాధ్యాయులుగా స్థిరపడినాం. మా పిల్లలకు ఒత్తిడి లేని చదువు కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాం.. మా ఇద్దరు పిల్లలను సర్కారు బడిలోనే చదివిస్తున్నాం' అని ఉపాధ్యాయ దంపతులు శ్యామలత, రాజు చెబుతున్నారు. శ్యామలత మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రాపల్లి జడ్పీఎస్ పాఠశాలలో, రాజు గూడూరు మండలం గుండెంగ ప్రాథమికొన్నత పాఠశాలలో గణితం టీచర్లుగా పని చేస్తున్నారు. వారి ఇద్దరు పిల్లలు హిమాన్షుసహన్, కొవిద్‌సహన్ వరంగల్‌లోని చార్‌బౌలి ప్రభుత్వ పాఠశాలలో ఆరు, ఎనిమిది తరగతులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో హోం వర్క్ పేరుతో విద్యార్థులపై ఒత్తిడి ఉంటుందని ఆ ఉపాధ్యాయ దంపతులు అంటున్నారు. ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే అయినా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఆ ఉపాధ్యాయుల పిల్లలంతా సర్కారుకే..

మరిపెడ మండలం సీతారాంపురంతండా, మరిపెడ ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారు. మరిపెడ జడ్పీఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నందిగామ జనార్దనాచారి తన కుమార్తె సరస్వతిని పదోతరగతి, మరో ఉపాధ్యాయుడు సారయ్య తన కుమార్తె దేవిని ఏడోతరగతి, ఉపాధ్యాయుడు లాల్‌చంద్ తన కుమార్తె మైథిలీని ఏడోతరగతి, కె.వెంకటేశ్వర్లు, అనురాధ దంపతుల పిల్లలు మరిపెడ ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఇస్మిత 8వ తరగతి, హర్షద్ 7వ తరగతి చదివిస్తున్నారు. వీరే కాకుండా దంతాలపల్లి జడ్పీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ పండిట్ డి.పరంకుశచారి 9వ తరగతి చదువుతున్న తన కుమార్తె సిరిచందనను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. అలాగే కొత్తగూడ మండలానికి చెందిన పుల్సం కవిత తన కుమార్తె సాహిత్యను గూడూరుకు చెందిన ఉపాధ్యాయుడు తాటి బుచ్చిరాములు తన ఇద్దరు పిల్లలు వేదశ్రీ 2వ తరగతి, గాయత్రి 1వ తరగతిలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారు. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక మంది ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## తాను చదువు చెప్పే బడిలోనే..

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో స్టాలిన్ బేగ్ గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన స్టాలిన్‌బేగ్ తాను పాఠాలు చెప్పుతున్న బడిలోనే తన ఇద్దరు పిల్లలను కూడా చదివిస్తున్నారు. ఇటీవలే భీమదేవరపల్లి పాఠశాలలో కుమార్తె పదో తరగతి పూర్తి చేయగా.. కుమారుడు తల్వార్‌బేగ్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్న స్టాలిన్‌బేగ్ ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రైవేట్ బడిలో ఉండరని, ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణ విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శకంగా ఉంటుందని స్టాలిన్‌బేగ్ పేర్కొంటున్నారు.

## ఇద్దరు పిల్లలు సర్కారు బడికే..

ములుగు జిల్లా బండారుపల్లి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో టీజీటీగా పని చేస్తున్న సుధారాణి తన ఇద్దరు పిల్లలను అదే పాఠశాలలో చదివిస్తున్నారు. తన కుమారుడు సుమితేష్ 8వ తరగతి, కుమార్తె సంవిద 6వ తరగతి టీజీఎంఎస్‌లో చదువుతున్నారు. అలాగే ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా పని చేస్తున్న ఎం.వెంకటేశ్వరాచారి తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నారు. ఇదే గ్రామంలోని జడ్పీఎస్ పాఠశాలలో కుమారు చైతన్యరిషి 8వ తరగతి చదువుతుండగా, కుమార్తె ఆరాధ్య 6వ తరగతి చదువుతోంది. చైతన్యరిషి 2వ తరగతి నుంచి, ఆరాధ్య 1వ తరగతి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. తాను చదువు చెప్పే సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య ఉందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ బడిలో ఉన్నారని, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడిలోనే చదివిస్తున్నామని ఆ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.



## కారులో కూరగాయల విక్రయం

జూలైవాడ, జూలై 27: కూరగాయలను సైకిళ్లు, తోపుడు బండ్లపై వాడవాడల తిరుగుతూ విక్రయించేవారు. ఎలాంటి అద్దె ఖర్చు లేకుండా మొబైల్ వాహనాలపై వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఎక్కువగా శాతం వాహనాలపై ఉదయం, సాయంత్రం వేళల్లో టిఫిన్ సెంటర్లు కొనసాగుతున్నాయి. ఓ యువకుడు వినూత్నంగా ఆలోచించి కారునే కూరగాయల విక్రయ కేంద్రంగా మార్చుకున్నాడు. శనివారం హనుమకొండ గ్రేటర్ 59వ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ కాలనీలో ఖరీదైన కారులో వివిధ రకాల కూరగాయలు విక్రయిస్తూ పలువురిని ఆకర్శించాడు. కారు వెనుక డిక్కీలో తూకం మిషన్ ఏర్పాటు చేసుకొని కూరగాయలు విక్రయిస్తున్నాడు.



కారులో కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం

## పెండింగ్ స్లాట్‌లకు హాజరుకావాలి..

### డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీనివాస్ పుప్పాల

వరంగల్ క్రైం, జూలై 27: హనుమకొండ రవాణా శాఖ కార్యాలయంలో జనవరి 2020 నుంచి ఇప్పటి వరకు స్లాట్ బుక్ చేసుకున్న అప్లికేషన్లు 1,263 పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి హాజరుకావాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీనివాస్ పుప్పాల ఒక ప్రకటనలో కోరారు. వాహన యజమానులు, డ్రైవింగ్ లైసెన్సుదారులు రవాణాశాఖ వెబ్‌సైట్‌లో స్లాట్ బుక్ చేసుకుని, ఫీజు చెల్లించి కార్యాలయానికి వచ్చి డ్రైవింగ్ టెస్ట్, వాహన ఇన్స్‌స్పెక్షన్ వంటివి చేయించకపోవడం వల్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీని వలన ఏదైనా న్యాయపరమైన సమస్యలు, ఇన్సూరెన్స్ సమస్యలు వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవారు చింతగట్టు క్యాంపు వద్ద ఉన్న కార్యాలయంలో సంప్రదించి పరిష్కరించుకోవాలని శ్రీనివాస్ సూచించారు.

## కమిషనరేట్‌లో ముగ్గురు సీఐల బదిలీ

వరంగల్ క్రైం, జూలై 27: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ ఆదివారం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఒ.రమేశ్ కమిషనరేట్ నుంచి సీసీఎస్ వరంగల్, పి.దామోదర్ కమిషనరేట్ నుంచి సీసీఎస్ వరంగల్, ఎం.రంజిత్‌కుమార్ కమిషనరేట్ నుంచి వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు కేటాయించారు.

## ఎంజీఎం మాజీ సూపరింటెండెంట్ బదిలీపై వెలసిన ఫ్లెక్సీలు



వరంగల్ మెడికల్, జూలై 27: ఇటీవల ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ వి.చంద్రశేఖర్ ములుగు వైద్య కళాశాలకు ప్రొఫెసర్‌గా బదిలీ కావడంపై ఎంజీఎం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు ఎంజీఎంకు పట్టిన పీడ విరగడ అయిందంటూ ఎంజీఎం గేటుకు ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి ఏర్పాటు చేశారు. కాగా, ఈ ఘటన పెద్దాస్పత్రిలో చర్చనీయాంశంగా మారింది.

## ఎన్పీడీసీఎల్ స్టోర్‌ను తనిఖీ చేసిన ఎస్ఈ

హనుమకొండ టౌన్, జూలై 27:ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన విద్యుత్ సామగ్రిని సరఫరా చేసే స్టోర్‌ను హనుమకొండ ఎస్ఈ కె. వెంకటరమణ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీఅండ్‌డీ వర్క్స్ కొత్త సర్వీసుల రిలీజ్‌లు, ఇతరత్రా అవసరాలు తీర్చడానికి స్టోర్‌లో మెటీరియల్ లభ్యతపై ఆరా తీశారు.



## విద్యార్థి సంఘ నాయకులపై చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్‌కు ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం వినతి**

హనుమకొండ కలెక్టరేట్, జూలై27: కొందరు విద్యార్థి సంఘాల పేర్లు చెప్పుకుంటూ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలను డబ్బులు డిమాండ్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య కమిటీ నాయకులు శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ ప్రావీణ్యకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘాల నాయకులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, ఆర్‌టీఏ, బీఎస్ఎఫ్, ఏఐఎస్‌బీ విద్యార్థి సంఘాల అధ్యక్షులు తమ కళాశాలలకు వచ్చి చందాల వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. చందా ఇవ్వని కళాశాలల ముందు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనే పేరుతో ధర్నాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. నిరుద్యోగులైన తాము ప్రైవేట్ కళాశాలలు పెట్టుకుని ఉపాధి పొందుతూ ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు, కొందరు కుల సంఘాల నాయకులు ఆర్‌టీఏ యాక్ట్ కింద నోటీసులు ఇస్తూ తమను ఒత్తిడి గురి చేస్తున్నారన్నారు. వెంటనే ఈ విద్యార్థి సంఘాల నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి రాజు, గౌరవ సలహాదారులు గౌరు తిరుపతిరెడ్డి, కుమార్, రాజిరెడ్డి, రాంమూర్తి, కరుణాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, తాళ్లపల్లి స్వామి తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం నాయకులు

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు

బాలసముద్రం, జూలై 27: ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను శనివారం హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరమ్‌సింగ్ ఆధ్వర్యంలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ధరమ్‌సింగ్ మాట్లాడుతూ.. ఇంధనాన్ని పొదుపుగా వాడి ఆదాయం తెచ్చి సంస్థను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. విధి నిర్వహణలో ప్రతీ ఒక్కరు తమ ప్రతిభను కనబరిచి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ నజియాసుల్తానా, మెకానిక్ సూపర్‌వైజర్ వి.చంద్రశేఖర్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు



అవార్డులు పొందిన ఉద్యోగులు

## అలంకారప్రాయంగా టీ డయాగ్నోస్టిక్ సెంటర్లు

- రేడియాలజీ పరీక్షలు లేవు..
- ఏడుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బందే..
- డిప్యూటేషన్ సిబ్బందితో సరి

వరంగల్ మెడికల్, జూలై 27: పేద రోగుల సౌకర్యార్థం అట్టహాసంగా ప్రారంభించిన టీడయాగ్నోస్టిక్ కేంద్రం సిబ్బంది కొరతతో విలవిలలాడుతోంది. రేడియాజిస్టు వైద్యులు లేక సేవలు నిలిచిపోయాయి. ప్రభుత్వం ఆశించిన లక్ష్యం కళ్ల ముందే నీరుగారిపోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఎన్నో ఆశలతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు రేడియాలజీ సేవలు లేక నిరాశగా వెనుదిరుగుతున్నారు. హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రంపై కథనం.

### రేడియాలజీ వైద్యుడు కరువు

ప్రతీ వైద్య చికిత్సలో రేడియాలజీ విభాగానికి అత్యంత ప్రాధాన్యముంటుంది. ఇందులో ప్రధానంగా ఈసీజీ, మెమోగ్రఫీ, అబ్డామిన్ స్కాన్, ఎక్స్‌రే మిషన్లు ఉన్నాయి. కానీ రేడియాలజీ వైద్యులు లేకపోవడంతో ఇవన్నీ మూలనపడ్డాయి. సిటీ, ఎంఆర్ఐ పరికరాలు ఇంతవరకు మంజూరు కూడా కాలేదు. రేడియాలజీ వైద్యుడి కోసం రెండుసార్లు నోటిఫికేషన్ ఇచ్చినా ఎవరూ ముందుకు రాలేదని హబ్ నిర్వాహకులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు, ప్రత్యేక చొరవ చూపితే డిప్యూటేషన్‌పై ఓరేడియాలజీని పంపించే అవకాశం ఉన్నప్పటికీ చొరవ చూపకపోవడంతో విభాగం సేవలు నిల్‌గా మారాయని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

### రెండు విభాగాలు మాత్రమే..

టీహబ్‌లో రేడియాలజీ, పాథాలజీ, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ విభాగాలు ఏర్పాటు చేశారు. వీటితో రేడియాలజీ విభాగానికి వైద్యుడు లేకపోవడంతో మొదటి నుంచి మూతపడింది. ఇక బయోకెమిస్ట్‌గా పని చేస్తున్న వైద్యులు ఇటీవల బదిలీల్లో వెళ్లిపోవడంతో ఆ విభాగం మూతపడే దశలో ఉంది. ప్రస్తుతం పాథాలజీ, మైక్రో బయాలజీ విభాగాలు మాత్రం ఏడుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందితో నెట్టుకొస్తున్నారు.

### నిత్యం వేయి శాంపిళ్లు

హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్బన్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఈహెచ్ఎస్, ఇలా 33మార్గాల ద్వారా శాంపిళ్లు టీహబ్‌కు చేరుకుంటాయి. స్టెరిలైజేషన్ కోల్డ్ స్టోరేజ్ కలిగిన మూడు వాహనాలు కూడా ప్రతీరోజు మూడు రూట్లలో వెళుతు సాయంత్రం 4గంటల వరకు శాంపిళ్లను సేకరించి, ఆధార్, ఫోన్ నెంబర్లను అనుసంధానం చేస్తున్నారు. పరీక్ష ఫలితాలను నేరుగా వారి మొబైల్‌లకు మెసేజ్ ద్వారా వెళుతున్నాయి.



నిరుపయోగంగా ఉన్న రేడియాలజీ సెంటర్

### మల విసర్జన పరీక్షలు లేవు

57 రకాల పరీక్షలు తెలంగాణ హబ్‌లో నిర్వహిస్తున్నప్పటికీ మలవిసర్జన పరీక్షలు మాత్రం రియజెంట్స్ లేవనేసాకుతో కొద్దికాలంగా పరీక్షలు నిలిపివేశారు. ప్రోటీన్ టెస్ట్, హెచ్‌బీ పర్సంటేజ్ టెస్టులు కూడా జరగడం లేదు.

### మూలనపడ్డ మిషన్లు

టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడంతో కల్చర్ మిషన్, ఎలక్ట్రోఫోర్స్, కాంగ్లో మీటర్ మిషన్లు మూలనపడ్డాయి. ప్రస్తుతం ఈ కేంద్రంలో ఏడుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. రోగుల తాకిడికి అనుకూలంగా టెక్నీషియన్లను నియమించాలని డిమాండ్ వ్యక్తం అవుతోంది. మిషన్ కూడా బ్రేక్‌డౌన్ అవుతున్నట్లు టీ హబ్ ఉద్యోగులు వాపోతున్నారు. టీ హబ్‌లో మౌలిక సదుపాయాల మెరుగు కోసం అధికారులు కృషి చేయాలని రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.






విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

శంభునిపేట, జూలై 27 : శారీరక ఎదుగుదల, రోగ నిరోధక శక్తిని పెంపొందించటానికి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారియర్స్ అధ్యక్షుడు శేర్ల అనిల్ కుమార్ సూచించారు. రంగశాయిపేటలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో శనివారం క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తహీనత(ఎనీమియా) పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆకారపు రాజగోపాల్, క్లబ్ జనరల్ సెక్రెటరీ కందికొండ కుమారస్వామి, కోశాధికారి సత్యనారాయణ, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా సిటీప్లానర్‌గా శైలజ

వరంగల్ కార్పొరేషన్, జూలై 27: గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్‌గా పనిచేస్తున్న బి.వెంకన్నను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘకాలం పాటు పనిచేసిన వెంకన్నకు అడిషనల్ సిటీ చీఫ్‌ప్లానర్‌గా పదోన్నతి కల్పిస్తూ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. వెంకన్న స్థానంలో హైదరాబాద్ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా పనిచేస్తున్న ఎం.శైలజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**బల్దియా డీసీపీగా రవీంద్ర రెడెకర్**

బల్దియా డీసీపీగా రవీంద్ర రెడెకర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.దానకిశోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బల్దియాలో పని చేసిన ప్రకాశ్ రెడ్డి జూన్‌లో ఉద్యోగ విరమణ పొందడంతో డీసీపీగా రవీంద్ర రెడెకర్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ డీటీ, సీపీగా పనిచేస్తున్నారు.

## 'దళిత కార్మికులను వేధిస్తున్న బల్దియా కమిషనర్'

వరంగల్ కార్పొరేషన్, జూలై 27: గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న దళిత కార్మికుల పట్ల కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వేధింపులు ఆపాలని, కార్మికులకు కనీస సౌకర్యాలు ఇవ్వకుండా వేటు వేయడం సరైంది కాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.ఉప్పలయ్య మండిపడ్డారు. శనివారం బల్దియా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 1వ డివిజన్‌లో పని చేస్తున్న కొందరు దళిత సఫాయి కార్మికులను, జవాన్‌లపై కమిషనర్ వేటు వేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్మికులకు వర్షాకాలంలో రెయిన్ కోట్లు, ఆప్రాన్లు, యూనిఫామ్స్, పారలు, కొడవళ్లు ఇతర పరికరాలు ఇవ్వకుండా వర్షంలో సైతం పని చేయాలని ఆదేశించడం అమానవీయ చర్య అని మండిపడ్డారు. కమిషనర్ చర్యలకు నిరసనగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు ఈనెల 30న బల్దియా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ ధర్నాకు బల్దియా కార్మికులు పెద్దఎత్తున హాజరుకావాలని ఉప్పలయ్య పిలుపునిచ్చారు.

## టాకాస్ సదస్సును విజయవంతం చేయాలి


ఖిలావరంగల్ కోటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టాకాస్ నాయకులు

ఖిలావరంగల్, జూలై 27: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంబిస్తున్న కక్షపూరిత విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 4న తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య(టాకాస్) రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం ఖిలావరంగల్ అమరవీరుల స్థూపం వద్ద ఆగస్టు 4న, వరంగల్ పద్మశాలీ భవనం(చార్‌బౌళి)లో జరిగే సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా వరంగల్ జిల్లా కన్వీనర్ రామ సురేందర్, జక్కలొద్ది గ్రామ ఉపాధ్యక్షుడు గజ్జ చందు, షైదం రవి, డైమండ్ బాబు, గద్దల మహేందర్, పులిచర్ల భాస్కర్, కాంపెల్లి దాస్, డి.కర్ణాకర్ పాల్గొన్నారు.

## ఆకు, కూరగాయల రైతులకు న్యాయం చేస్తాం


రైతులను సన్మానించిన లయన్స్‌క్లబ్ సభ్యులు

ఖిలావరంగల్, జూలై 27: ఆకు, కూరగాయలు పండించే రైతులకు తగిన న్యాయం చేస్తామని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మల అన్నారు. శనివారం ఖిలావరంగల్‌లోని ముదిరాజ్ భవనంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ భీమారం ఆధ్వర్యంలో రైతు సదస్సు, రైతులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ లక్ష్మీపురంలో కూరగాయల మార్కెట్‌లో ఆకు, కూరగాయలు అమ్ముకునే రైతులకు అడ్డాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న నిర్మలను క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ వెంకట్‌రెడ్డి సన్మానించారు. అనంతరం రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 38వ, డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా-దామోదర్‌యాదవ్, లయన్స్‌క్లబ్ ఆఫ్ భీమారం డిస్ట్రిక్ గవర్నర్ కుందారపు వెంకట్‌రెడ్డి, డిస్ట్రిక్ గవర్నర్ పొట్లపల్లి శ్రీనివాసరావు, జోన్ పర్సన్ రాజారాం, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు సాగర్ల శ్రీనివాస్, ఖిలావరంగల్ బాధ్యుడు జారతి సత్యనాథ్, ఖిలావరంగల్ సొసైటీ డైరెక్టర్ తోటకూరి నర్సయ్య పాల్గొన్నారు.

## 'సీపీఆర్' తెలుసుకోవాలి : డీఎంహెచ్‌వో



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

పోచమ్మమైదాన్, జూలై 27: అత్యవసర సమయంలో సీపీఆర్ చికిత్స విధానంతో ప్రాణాలు కాపాడవచ్చని, ప్రతీ ఒక్కరు సీపీఆర్ విధానం తెలుసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం సీపీఆర్ కార్డియోపల్మనేరి రిసాసిటేషన్ - పునర్జన్మపై వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయు మార్గం, శ్వాస ప్రసరణ, డిఫిబ్రిలేషన్, షాక్ తదితర వాటికి సీపీఆర్ చికిత్స చేసి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఆరోగ్య సిబ్బంది మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు సీపీ ఆర్ చికిత్స విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మశ్రీ, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, ఎస్‌ఓ విజయలక్ష్మి, డీపీఓ అర్చన పాల్గొన్నారు.

## గుడుంబారహిత మండలంగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజ్‌కుమార్

సంగెం, జూలై 27: సంగెంను గుడుంబారహిత మండలంగా తీర్చిదిద్దేందుకు రాజకీయ పార్టీలు అధికారులకు సహకరించాలని తహసీల్దార్ రాజ్‌కుమార్ కోరారు. శనివారం మడంల కేంద్రంలోని రైతు వేదికలో వర్ధన్నపేట ఎక్సైజ్‌శాఖ సీఐ స్వరూపరాణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో ఏర్పాటు చేశారు. సదస్సులో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గుడుంబాతయారు,అమ్మకాలు నిషేధించేందుకు పోలీస్, ఎక్సైజ్‌శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్,సంగెం ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

## 'దౌర్జన్యంగా ప్రహరీ ధ్వంసం చేశారు'

గీసుగొండ, జూలై 27: విశ్వనాథపురం శివారు లోని శివశంకర్ బిన్నీ రైస్ మిల్లు ప్రహరీని కొం తమంది దౌర్జన్యంగా ప్రొక్లైనర్‌తో ధ్వంసం చేశా రని బాధితుడు నల్లూరి మహేందర్ వాపోయా డు. శుక్రవారం గీసుగొండలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ 23 ఏళ్ల క్రితం భూమిని కొని దానిలో రైస్‌మిల్లు నిర్మించి, ప్రహరీ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. శనివారం పొన్నం అజ య్ అనే వ్యక్తి గుర్తుతెలియని వ్యక్తులతో వచ్చి గోడను ప్రొక్లైనర్‌తో ధ్వంసం చేయించాడని ఆవే దన చెందాడు. తనకు రూ.4లక్షల నష్టం వాటిల్లిం దని, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# అధ్వానంగా ఆర్టీఏ కార్యాలయం

- వరద నీటితో నిండిన ఆఫీస్
- గుంతలమయంగా మారిన రోడ్డు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- ఏళ్లయినా ఆరంభంకాని అభివృద్ధి పనులు


ఆర్‌టీఏ కార్యాలయంలో నిలిచిన వర్షం నీరు

ఖిలావరంగల్, జూలై 27: వరంగల్ జిల్లాలోని నాయుడు పెట్రోల్‌పంపు, సాయినగర్, లెనిన్‌నగర్ మీదుగా ఆర్టీఏ కార్యాలయం వరకు కంకరతేలిన రోడ్లు, మోకాలులోతు గుంతలు పడి వాహనాల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాదచారులు నడవలేని పరిస్థితి దాపురించింది. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి పక్కనే ఆర్‌టీఏ కార్యాలయం ఉన్నా, అక్కడికి వెళ్లాలన్నీ అష్టకష్టాలు పడాల్సిందే. రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లే అధ్వానంగా మారింది. వరంగల్ జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని 16ఏళ్ల క్రితం రంగశాయిపేట, నాయుడు పెట్రోల్‌పంపు సమీపంలో ఏర్పాటు చేశారు. గతంలో వరంగల్, హనుమకొండ జిల్లాల రవాణాశాఖ కార్యాలయాలు రెండూ ఇక్కడే కార్యకలాపాలు సాగించేవి. మూడేళ్ల క్రితం హనుమకొండ జిల్లా వేరు కావడంతో దానిని హనుమకొండ జిల్లా సమీపంలోకి ఆర్టీఏ కార్యాలయాన్ని మార్చారు. ప్రస్తుతం వరంగల్ జిల్లా కార్యాలయం కొనసాగుతోంది. కార్యాలయానికి నిత్యం ద్విచక్ర, ఆటో, కార్లు, ట్రాక్టర్‌లు, ప్రైవేట్ బస్సులు, డీసీఎంలు, లారీలు, టిప్పర్‌లు తదితర వాహనాలు రిజిస్టేషన్‌ల కోసం 100కు పైగా వస్తుంటాయి. వర్ధన్నపేట, పర్వతగిరి, నర్సంపేట, గీసుగొండ, సంగెం, వరంగల్, ఖిలా వరంగల్ తదితర మండలాల నుంచి వాహనాల రిజిస్ట్రేషన్ కేసం ఇక్కడికే వస్తుంటారు. వరంగల్ జిల్లా రవాణాశాఖ అధికారి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లు, వాహనాల రిజిస్ట్రేషన్‌తోపాటు కార్యాలయం లోపల సైతం గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి మోకాలులోతు గుంతలు పడి అధ్వానంగా మారాయి. దీంతో వాహనాలు ద్విచక్ర, ఆటో, కార్లు, బస్సులను డ్రైవింగ్ చేసి చూపించాల్సిన పరిస్థితితులున్నాయి. ప్రతీరోజు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థకు లైసెన్సులు, రిజిస్ట్రేషన్‌ల ద్వారా లక్షలాది రూపాయలు సమకూర్చే జిల్లా రవాణా శాఖా కార్యాలయానికి వచ్చే వాహనాలకు సరైన రోడ్డుతోపాటు, కార్యాలయంలో సైతం వాహనదారులకు డ్రైవింగ్ ప్లాట్‌ఫాంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి కార్యాలయంలో బురదతో పాటు వర్షంనీరు, మోకాలు లోతు గుంతలుపడి ఉండడంతో వాహనదారులు అందులో నుంచే తమ వాహనాలను డ్రైవింగ్ చేసి చూపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఖమ్మంరోడ్ నుంచి నాయుడు పంపు మీదుగా లెనిన్‌నగర్ గుండా ఆర్‌టీఏ కార్యాలయం వరకు రోడ్డును ఏర్పాటు చేయాలని వాహనదారులు సంబంధిత ప్రజా ప్రతినిధులను, జిల్లా రవాణా శాఖ అధికారులు కోరుతున్నారు.

**చెత్తకుప్పగా మారిన పరిసరాలు**

ఆర్టీఏ కార్యాలయం లోపల గతంలో పట్టుబడిన వాహనాలు, కోర్టు కేసులు ఉన్న పలు వాహనాల విడిభాగాలతో అధ్వానంగా మారింది. ఇనుప సామగ్రి అమ్మే కొట్టంలాగా మారింది. ఎక్కడచూసినా ఆటో, డీసీఎం, ట్రాక్టర్, తదితర భారీ వాహనాల విడిభాగాలు ఉండడంతో రవాణాశాఖా కార్యాలయం చెత్తకుప్పగా మారింది. గుంతలు పడడంతో వర్షాకాలంలో బురదమయంగా మారుతున్నాయి. కనీసం రోడ్డుపై నుంచి ప్రతిరోజు రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


బురదమయంగా మారిన ఆర్‌టీఏ కార్యాలయం రోడ్డు

**బురదమయంగా మారిన రోడ్లు**

ఆర్టీఏ కార్యాలయానికి వచ్చే వాహనదారులు నర్సంపేట, సంగెం, వరంగల్, ఖిలావరంగల్, రంగశాయిపేట నుంచి గవిచర్ల రోడ్డు మీదుగా ఆర్‌టీఏ కార్యాలయానికి, అలాగే వర్ధన్నపేట, పర్వతగిరిల నుంచి వచ్చే వాహనాలు నాయుడుపెట్రోల్ పంపు మీదుగా లెనిన్‌నగర్ ద్వారా ఆర్‌టీఏ కార్యాలయానికి చేరుకుంటారు. ఈ రోడ్లు అరకిలోమీటర్ వరకు మోకాలు లోతు గుంతలు పడి, వర్షపునీరు నిండి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నాలుగు, ఐదు ఫీట్ల లోతు, ఎత్తులో డ్రైయినేజీలు ఉండడంతో ద్విచక్ర వాహనాలు, ఆటో, కార్లతోపాట భారీ వాహనదారులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఆటుగా వెళ్లే 42వ, డివి జన్ సాయినగర్, లెనిన్‌నగర్ పాదచారులు సైతం వర్షం, డ్రైయినేజీ నీళ్ళు, చెత్తా, చెదారాలలో అపరిశుభ్రంగా తయారయ్యాయి.

**డ్రైవింగ్ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేయాలి**
**జన్నారపు రాజేందర్, వాహనదారుడు**



రంగశాయిపేటలోని ఆర్‌టీఏ కార్యాలయంలో డ్రైవింగ్ చేసే ప్లాట్‌పాం వర్షం నీటితో ప్రమాదకరంగా మారింది. ఆర్టీసీ కార్యాలయ దారిలో గుంతలు ప్రమాదకరంగా మారాయి. కార్యాలయంలో డ్రైవింగ్ ప్లాట్‌ఫాంను మరమ్మతు చేయాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

**నాలుగేళ్లుగా రోడ్డు వేయడం లేదు**
**రాజేశ్వర్, లెనిన్‌నగర్**



ఖమ్మం రోడ్ నుంచి నాయుడు పెట్రోల్‌పంపు మీదుగా లెనిన్‌గనర్, సాయిన గర్‌లకు ఐదేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ఏడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డును నిర్మించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో ఇంటి నుంచి బయటికి వెళ్లిన వారు రాత్రి ఇంటికి వచ్చే క్రమంలో బురదరోడ్డు గుండా ఇంటికి రాదడం చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## మృతుల కుటుంబాలకు పరామర్శ


మొండ్రాయిలో మృతదేహానికి నివాళులర్పిస్తున్న ధర్మారెడ్డి

సంగెం, జూలై 27: మొండ్రాయిలో మృతిచెందిన కొనకటి రామక్క, వడ్డె మొగిలి మృతదేహాలకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చారు. కార్యక్రమంలో సంగెం మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, గీసుగొండ మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, సంగెం మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, గ్రామ మాజీ ఎంపీటీసీలు కడుదూరి సంపత్, కొనకటి రాణీమొగిలి, మాజీ సర్పంచ్ గూడ కుమారస్వామి పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో ఆత్మహత్య


సత్యం (ఫైల్)

గిర్మాజీపేట, జూలై 27 : ఆర్థిక ఇబ్బందులకుతోడు, అనారోగ్య సమస్యలు వెంటాడడంతో జీవితంపై విరక్తి చెందిన చిరుద్యోగి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ కథనం ప్రకారం. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన వద్లూరి సత్యం(42) ప్రయివేట్ చిట్‌ఫండ్ కంపెనీలో చిరుద్యోగం చేస్తుండేవాడు. నాలుగేళ్ల క్రితం తలకు సంబంధించి అనారోగ్యానికి గురవడంతో ఎంజీఎం, హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అనారోగ్యంతో ఏ పనిచేయలేక పోతుండంటంతో భార్య రాణి స్థానిక కస్తూరిబాయి స్కూల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోసిస్తోంది. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన సత్యం నల్లబెల్లి నుంచి వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుని 2వ నెంబర్ ప్లాట్‌ఫాం సమీపంలో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టంఅనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ పి.రాజు కేసు దర్యాప్తు చేస్తున్నాడు. సత్యంకు ఇద్దరుక కూతుళ్ల ఉండగా, గతంలో ఓ కూతురు మృతి చెందింది.

**ఉద్యమ సమయంలో క్షీణించిన ఆరోగ్యం**

తెలంగాణ మలి ఉద్యమంలో సత్యం క్రియాశీలకంగా పని చేశాడని, ఆ సమయంలోనే ఆరోగ్యం క్షీణించిందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. అప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నా ఎవరూ పట్టించుకోలేదనే ఆవేదన వ్యక్తం చేశారు.

# వాహన మరమ్మతుల పనుల్లో వేగం పెంచండి

- మేయర్ గుండు సుధారాణి


బల్దియా షెడ్డును తనిఖీ చేస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, జూలై 27 : యుద్ధప్రాతిపదికన వాహనాలు మరమ్మతు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని బల్దియా వెహికిల్ రిపేరు షెడ్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. షెడ్డులో చేపడుతున్న సివిల్ పనుల తీరుపై అడిగి తెలుసుకున్నారు. అక్కడ పెద్ద మొత్తంలో ఉన్న స్క్రాప్‌ను తరలించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ పనులతో చేపట్టిన ట్రాన్స్‌పర్ స్టేషన్ పనుల కారణంగా మట్టిని అడ్డుగా పోయడంతో నీరు నిలిచిపోయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి మట్టిని తక్షణమే తొలగించి డస్ట్ మొరం పోయాలని సదరు కాంట్రాక్టర్‌పై మండిపడ్డారు. మరమతు కోసం వచ్చే బల్దియా వాహనాలను 2, 3 రోజుల్లో రిపేరు చేసి పంపించాలని చెప్పారు. స్క్రాప్‌కు సంబంధించిన టెండర్‌ను పిలిచి అక్కడి నుంచి తొలగించాలన్నారు. సెకండరీ ట్రాన్స్‌ఫర్మేషన్ పనులు త్వరంగా పూర్తిచేసి అందుబాటులోకి వచ్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, ఇన్‌చార్జి ఎస్‌ఈ రాజయ్య, డీఈ సంతోష్‌బాబు, ఏఈ సంతోష్‌తోపాటు కాంట్రాక్టర్ శ్రీనివాస్ గౌడ్, పీఆర్‌వో ఆయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

## 5 లోపు రైతుబీమా చేసుకోవాలి


రైతులతో మాట్లాడుతున్న హరిప్రసాద్‌బాబు

గీసుగొండ, జూలై 27: గత సంవత్సరం ఆగస్టు తర్వాత కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు ప్రభుత్వ రైతుబీమా కోసం ఆగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు. శనివారం మొగిలిచర్ల రైతువేదికలో రైతుబీమాపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 2024 జూన్ 28 నాటికి పట్టాదారు పాస్‌బుక్ పొంది ఉండి, 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయస్సు గల రైతులకు బీమా వస్తుందన్నారు. అర్హులైన వారు సంబంధిత ఏఈవోలకు రైతుబీమా దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను స్వయంగా అందచేయాలని సూచించారు. మండలంలో ఇంకా 700 మంది రైతులు బీమా చేసుకోలేదని చెప్పారు. మరిన్ని వివరాలకు ఏఈవోలు రజిని(81060 56126), విజయ్(94934 37301), అబిద్‌హుస్సేన్(9640307196), కావ్య(7671875558), అఖిల(7842588366)ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా రెడ్ డే



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులతో అధినేత తాళ్ల మల్లేశం

వరంగల్‌సిటీ, జూలై 27: ఎల్బీనగర్‌లోని లర్నర్స్‌లాండ్ స్కూల్‌లో శనివారం ఆ స్కూల్ ప్రిన్సిపాల్ బెస్లీరాణి ఆధ్వర్యంలో రెడ్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాఠశాల అధినేత తాళ్ల మల్లేశం హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు రెడ్ కలర్ డ్రెస్సులో ఆకట్టుకున్నారు. అనంతరం తాళ్ల మల్లేశం రెడ్ కలర్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఆర్టీసీ డ్రైవర్ మృతి


శ్రీనివాస్(ఫైల్)

గీసుగొండ, జూలై 27: కడుపునొప్పి భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆర్టీసీ బస్ డ్రైవర్ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం. మచ్చాపూర్‌కు చెందిన కంబాల శ్రీనివాస్(45) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. కడుపు నొప్పి ఎక్కువవడం తో ఈనెల 22న ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబీకులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

గీసుగొండ, జూలై 27: గీసుగొండ మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న నలుగు రిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 12,810 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బాబు లాల్ తెలిపారు. శనివారం వాటర్ టాంక్ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచా రం రావటంతో అక్కడికి వెళ్లగా పేకాట ఆడుతున్న వారిని గుర్తించి కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.

## మూడు షాపుల్లో చోరీ


సీసీ పుటేజీని పరిశీలిస్తున్న సీఐ గోపి

మట్టెవాడ, జూలై 27: మూడు ఐరన్ షాపుల్లో షట్టర్లను పగలగొట్టి నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. సీఐ కథనం ప్రకారం శనివారం తెల్లవారుజామున వరంగల్ హంటర్‌రోడ్‌లోని మూడు ఐరన్ మర్చంట్ షాపుల్లో గుర్తు తెలియని వ్యక్తులు షట్టర్లను పగలగొట్టి రూ.35వేల నగదును అపహరించినట్లు తెలిపారు. హంటర్‌రోడ్‌లోని జగదాంబ ఐరన్ శాంటైన్ షాపులో రూ.15వేలు, కనకదుర్గ ఐరన్ షాపులో రూ.5000, దుర్గా ఐరన్ షాపులో రూ.15వేలు అపహరించినట్లు తెలిపారు. షాపు యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, ఆయా షాపుల వద్ద ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు. నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ఇనుప రాడ్డుతో షట్టర్‌ను బ్రేక్‌చేసి షాపుల్లోకి ప్రవేశించి కౌంటర్లలో ఉన్న నగదును అపహరించినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిసింది.

# ఐదేళ్ల తర్వాత డబ్బులు రికవరీ

- ఆధార్‌కార్డులో మార్పులు చేస్తానని కాజేసిన నిందితుడు
- కేసు కోర్టులో ఉండగానే తిరిగి చెల్లింపు


బాధితులకు రికవరీ అయిన డబ్బులు అందజేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 27: ఆధార్ కార్డులో సవరణలు చేస్తానని చెప్పి ఓ వ్యక్తి ఐదేళ్ల క్రితం గ్రామస్తుల వద్ద డబ్బులు కాజేశాడు. విషయం గమనించిన బాధితులు కోర్టుకు వెళ్లారు. కేసు విచారణలో ఉండగానే నిందితుడు కాజేసిన డబ్బులను తిరిగి చెల్లించాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. 2019 జూలై మొదటి వారంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నెమలిగొండ గ్రామానికి వచ్చాడు. అప్పటికి నూతనజిల్లాలు ఏర్పడినందున సర్పంచ్‌కు మాయ మాటలు చెప్పి ఆధార్‌లో జిల్లా పేరును మార్చుతానంటూ జీపీలోనే అడ్డా ఏర్పాటు చేసుకున్నాడు. వారం రోజులపాటు గ్రామంలోనే మకాం వేసి గ్రామస్థుల ఆధార్‌కార్డులను ల్యాప్‌టాప్‌లో నమోదు చేసుకున్నాడు. 295మంది బ్యాంకు ఖాతాల నుంచి రూ.600 నుంచి రూ.1000 వరకు కాజేశాడు. వారం రోజుల తరువాత బాధితులు బ్యాంకులకు వెళితే వారి ఖాతాల్లో డబ్బులు లేకపోవడంతో మోసం జరిగిందని గ్రహించారు. అప్పటికే నిందుతుడు గ్రామం నుంచి పరారయ్యాడు. ఈ విషయమై సర్పంచ్, ఎంపీటీసీలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ రాజిరెడ్డి కేసు నమోదు చేశారు. న్యాయం కోసం పలుమార్లు కోర్టుకు వెళ్లారు. కేసు విచారణలో ఉండగానే ఎలాగైనా డబ్బులు చెల్లించక తప్పదని భావించిన నిందితుడు తాను కాజేసిన రూ. 1,80,000 లను శనివారం కోర్టు ద్వారా మాజీ ఎంపీటీసీ పులి యాకయ్యకు అందించాడు. ఆయన డబ్బులు పోగొట్టుకున్న వారి జాబితాను గోడలపై అంటించి అందరినీ జీపీకి పిలిపించారు. లిస్టు ప్రకారం అందరికీ డబ్బులు అందించారు. ఐదేళ్లకైనా డబ్బులు వచ్చాయని బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

## కొమ్మాల నరసింహుడిని దర్శించుకున్న జడ్జి


ఆలయంలో పూజలు చేస్తున్న జడ్జి శిరీష

గీసుగొండ, జూలై 27: కొమ్మాల శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారిని నర్సంపేట ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పి.శిరీష శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఊకల్ నాగేంద్రస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్షాచార్యులు, కొమ్మాల ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు, ఫణి పాల్గొన్నారు. కాగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఈఓ వెంకటేష్‌లు నరసింహస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## బీసీ కులగణన చేయాల్సిందే..

కాజీపేట, జూలై 27: కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాటప్రకారం కులగణన చేయాల్సిందే.. విస్మరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేముందు కామారెడ్డి సభలో రాహుల్‌గాంధీ సమక్షంలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా కులగణన చేయాలన్నారు.

## సదరం సర్టిఫికెట్ ఉన్నా పింఛన్ రావడంలేదని కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కి విన్నవిస్తున్న మురళీమోహన్

దుగ్గొండి, జూలై 27 : సదరం సర్టిఫికెట్ కలిగి ఉండి 2021లో అధికారులకు అందించినప్పటికీ పింఛన్ రావడంలేదని మండలంలోని తిమ్మంపేటకు చెందిన పలువురు శనివారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ సత్యశారదకి మొరపెట్టుకున్నారు. తిమ్మంపేటకు చెందిన దండు మురళిమోహన్, ఎలకంటి స్వామి, దండు రక్షిత్‌లు గ్రీవెన్స్‌కు హాజరై ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో పింఛన్ పొందలేకపోయామని కలెక్టర్‌ను వేడుకున్నారు. దీంతో కలెక్టర్ స్పందించి బాధితుల వివరాలు అందించాలని ఆదేశించినట్లు వారు తెలిపారు. వారి వెంట తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ పాల్గొన్నారు.

గొడవ చేయొద్దన్నందుకు..

## యువకుడిపై బీర్ సీసాలతో దాడి


తలకు గాయాలతో యువకుడు రఘు

నర్సంపేట టౌన్, జూలై 27 : బెల్టుషాపులో ఒకరిపై మరొకరు గొడవ పడుతుంటే పక్కనే ఉన్న యువకుడు గొడవ చేయొద్దన్నందుకు ముగ్గురు యువకులు మద్యం మత్తులో బీర్ సీసాలతో దాడికి పాల్పడి వీరంగం సృష్టించిన సంఘటన నర్సంపేట మండలం లక్నేపల్లి శివారు బిట్స్ కళాశాల సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకున్నది. ఈ సంఘటనపై శనివారం బాధితుడు నర్సంపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం.. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన చెట్టబోయిన రఘుపతి వృత్తి రీత్యా కొలత పనులు ముగించుకొని వస్తూ మార్గ మధ్యంలోని నర్సంపేట మండలం లక్నేపల్లి శివారు బిట్స్ కళాశాల సమీపంలోని సిరిహాసిని దాబాలోకి శుక్రవారం రాత్రి టిఫిన్ చేయడానికి తన స్నేహితుడితో కలిసివెళ్లాడు. ఒక రూంలో అప్పటికే నర్సంపేట పట్టణానికి చెందిన మాదాసి అనిరుద్, వల్లబదాసు సిద్దార్థ్, ఎర్ర శ్రీశాంత్ అనే యువకులు మద్యం సేవిస్తున్నారు. వీరి పక్కన కొద్ది దూరంలో రఘుపతి, తన స్నేహితుడు టిఫిన్ చేస్తుండగా ముగ్గురు యువకులు ఒకరిపై మరొకరు ప్లేట్లు విసురుకుంటూ ఘర్షణ పడుతుండడంతో ఓ ప్లేట్ వచ్చి రఘుపతికి తగిలింది. దీంతో ఎందుకు గొడవపడుతున్నారు, ఆపండంటూ మందలించడంతో ఆగ్రహంతో ఊగిపోయిన ఆ యువకులు బీర్ సీసాలతో రఘుపతిపై దాడికి పాల్పడ్డారు. దీంతో తలకు తీవ్రగాయమై రక్తస్రావం కావడంతో వెంటనే నర్సంపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్థానిక టౌన్ సీఐ రమణమూర్తికి జరిగిన విషయం బాధితుడు వివరించాడు. వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా, చికిత్స అనంతరం శనివారం ఉదయం పోలీసులకు జరిగిన విషయంపై బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై పోలీసులను అడుగగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి


రాజేందర్ (ఫైల్)

చెన్నారావుపేట, జూలై 27 : విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కోనాపురంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన తుమ్మలపెల్లి రాజేందర్ (రాజిరెడ్డి) (52) అనే రైతు వ్యసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల నాటు వేయటంతో పొలానికి నీరు పారిద్దామని గ్రామ శివారు సరళకుంట చెరువు సమీపంలో ఉన్న తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. విద్యుత్ మోటారు నడవకపోవడంతో విద్యుత్ స్థంభానికి తగిలించిన తీగలను సరి చేస్తుండగా ఒకతీగ పైనుంచి ఊడి రైతుపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని చెలుకకు సమీపంలో ఓ రైతు సాయంత్రం సమయంలో వ్యవసాయ బావి వద్ద నుంచి వస్తుండగా రాజేందర్ మృతి చెంది ఉండడాన్ని గమనించాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కాగా, మృతునికి భార్య పద్మ, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నాడు. రైతు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థుల సమాచారం మేరకు ఏఎస్సై లక్ష్మణమూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో ఆత్మహత్య


సత్యం (ఫైల్)

గిర్మాజిపేట, జూలై 27 : ఆర్థిక ఇబ్బందులకుతోడు, అనా రోగ్య సమస్యలు వెంటాడడంతో జీవితంపై విరక్తి చెందిన చిరుద్యోగి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ కథనం ప్రకారం.. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన వద్లూరి సత్యం (42) ప్రైవేట్ చిట్‌ఫండ్ కంపెనీలో చిరుద్యోగం చేస్తుండేవాడు. నాలుగేళ్ల క్రితం తలకు సంబంధించి అనారోగ్యానికి గురవడంతో ఎంజీఎం ఆస్పత్రిలో, హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అనారోగ్యంతో ఏ పనిచేయలేక పోతుండడంతో భార్య రాణి స్థానిక కస్తూరిబాయి స్కూల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోసిస్తోంది. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన సత్యం నల్లబెల్లి నుంచి వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుని 2వ నెంబర్ ప్లాట్‌ఫాం సమీపంలో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య ఫిర్యాదుమేరకు హెడ్‌కానిస్టేబుల్ పి.రాజు కేసు దర్యాప్తు చేస్తున్నాడు. సత్యంకు ఇద్దరు కుమార్తెలు ఉండగా, గతంలో ఓ కూతురు మృతి చెందింది.

**ఉద్యమ సమయంలో క్షీణించిన ఆరోగ్యం..**

తెలంగాణ మలి ఉద్యమంలో సత్యం క్రియాశీలకంగా పనిచేశాడని, ఆ సమయంలోనే ఆరోగ్యం క్షీణించిందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. అప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

## నారక్కపేటలో విద్యార్థుల వరినాట్లు


నాటు వేస్తున్న విద్యార్థులు

నల్లబెల్లి, జూలై 27 : మండలంలోని నారక్కపేటలో ప్రభుత్వ బడి సమీపంలోని వ్యవసాయ భూమిలో విద్యార్థులు శనివారం నాట్లు వేశారు. పాఠ్యాంశాలలో భాగంగా వ్యవసాయ విధానంలో పరిశీలన, పరిశోధన కోసం వరినాట్లు వేశామన్నారు. అలాగే వరినాట్లు విధానంలో పొలం వద్ద ఉన్న రైతులను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొలంలోకి దిగి నాట్లు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్టివేత

పర్వతగిరి, జూలై 27 : మండల కేంద్రంతో పాటు అన్నారం షరీఫ్‌లో శనివారం వీధి కుక్కలను పట్టిస్తున్నారు. వీధి కుక్కలు గ్రామస్థులపై దాడులు చేసి గాయపరుస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు గ్రామస్థులు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆయా గ్రామాల్లో కుక్కలను పట్టిస్తున్నారు. వీధి కుక్కలను పట్టే కార్యక్రమం మరో మూడు, నాలుగురోజుల పాటు కొనసాగనుందని, పెంపుడు కుక్కలు ఉన్నవాళ్లు ఇళ్లల్లోనే జాగ్రత్తగా ఉంచుకోవాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రఘు, మోయినుద్దీన్ పాల్గొన్నారు.

# కేజీబీవీ చూపు ఎంపీ కావ్య వైపు!

**సమస్యలకు స్వస్తి పలకాలని కోరుతున్న విద్యార్థినులు**

**ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంతో అసంతృప్తి**

**కలెక్టర్ వచ్చినా తీరని కష్టాలు**

**పిచ్చి మొక్కలు, దోమలతో తంటాలు**


గత సంవత్సరం వర్షానికి కేజీబీవీలో నిలిచిన నీరు (ఫైల్)


ఇటీవల కేజీబీవీని సందర్శించిన కలెక్టర్ సత్యశారద (ఫైల్)

వర్ధన్నపేట రూరల్, జూలై 27 : ఆడపిల్లల ఆరోగ్యం పట్ల, వారి సమస్యల పట్ల ఎంతో శ్రద్ధ చూపే వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వైపు ఇప్పుడు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినిల చూపు పడింది. తమకు గతంలో కడియం ఫౌండేషన్ పేరిట నాప్‌కిన్స్, బుక్స్ అందించి, తమ ఆరోగ్యాల పట్ల ఎంతో శ్రద్ధ వహించి అవగాహన కలిగించే వారని, అలాంటి డాక్టర్, ఇప్పుడు వరంగల్ ఎంపీ కావడంతో తమ సమస్యలకు పరిష్కార మార్గాలు దొరికే ఆలోచన ఉందని విద్యార్థినిలుఆశగా ఎదురుచూస్తున్నారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్నప్పుడు కేజీబీవీని సందర్శించి వారికి అండగా నిలిచింది. ఇలా ఇక్కడే కాదు ఎన్నో చోట్ల సేవా కార్యక్రమాలు చేసిన కడియం కావ్య, ఇప్పుడు ప్రజాక్షేత్రంలోకి వచ్చి ఎంపీగా ఉండడంతో తమ కష్టాలు తీరుస్తుందని ఆశిస్తున్నారు.

**ఎంపీ కావడంతో ఎదురు చూపులు..**

కడియం శ్రీహరి డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడు వచ్చి సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అప్పట్లో కేజీబీవీలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎంతో కృషిచేశారు. దీని స్ఫూర్తిగా ఒకసారి కడియం కావ్య సైతం ఫౌండేషన్ పేరిట విద్యార్థినిలకు నెలసరి సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించి, ప్యాడ్స్, నాప్‌కిన్స్, బుక్స్ పంపిణీచేశారు. ప్రస్తుతం ఎంపీగా కడియం కావ్య ఉండడంతో కేజీబీవీ ఉపాధ్యాయులు ఇక్కడి సమస్యల పరిష్కారానికి ముగింపు పలకాలని ఎదురు చూస్తున్నారు.

**నిధుల లేమితో ఇక్కట్లు..**

కస్తూర్బాలో నిధుల లేమితో సమస్యలు తాండవ చేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన నిర్వహణనిధులు గత ప్రభుత్వం నుంచే నిలిచిపోయాయి. దీంతో కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యలు నెలకొని ఉన్నాయి. దీనికి తోడు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడంతో కేజీబీవీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఇటీవల జిల్లా కలెక్టర్ సత్య శారద కేజీబీవీని సందర్శించి, ఎన్నో సమస్యలు ఉన్నాయని గుర్తించారు. కానీ, ఇప్పటి వరకు వాటి సమస్యల పరిష్కారానికి ముందుకు రాలేదు. సమస్యలను నివేదిక రూపంలో ఇవ్వాలని చెప్పగా కేజీబీవీ ఎస్‌వో కరుణశ్రీ పూర్తిగా అందించారు. వాటిపై ఇంకా ఆదేశాలు రావాల్సి ఉంది.

**విద్యార్థినులు రోగాల బారిన పడే అవకాశం..**

కేజీబీవీ పరిసరా ప్రాంతాలతో పాటు లోపలి సముదాయం అధ్వానంగా తయారైంది. ఎక్కడ చూసిన గడ్డి, దుర్గంధం, బురద మయంగా మారింది. ప్లే గ్రౌండ్ సైతం పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. ప్రహరీ గోడ చుట్టూ పెద్ద చెట్లు ఉండడంతో పాటు వర్షపు నీరు వచ్చి చేరుతోంది. దీంతో దోమలు, ఈగలు హాస్టల్‌లో విజృంభిస్తున్నాయి. తరగతి గదులకు, నిద్రపోయే రూంల కిటికీలకు మెష్ డోర్లు లేక విద్యార్థినిలు దోమల బారిన పడుతున్నారు. ఇక కోతులు సైతం స్వైర విహారంచేస్తూ విద్యార్థినిలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల కలెక్టర్ వచ్చిన సమయంలో కుక్కల స్వైరవిహారం కూడా కేజీబీవీలో కనిపించింది. దీంతో అసలే వర్షాకాలం కావడంతో విద్యార్థినిలు రోగాల బారిన పడే అవకాశం ఉంది.

**సమస్యలు ఇవే..**

నీటిని శుద్ధి చేసే ఆర్‌వో ప్లాంట్ రిపేరులో ఉంది. తరగతి గదులు, మరుగుదొడ్ల డోర్లు, లోపల గచ్చు డ్యామేజ్ అయ్యాయి. కిటికీలకు తలుపులు సరిగా లేకపోడంతో పాటు మెష్ డోర్లు లేవు. కిచెన్ రూం, వాష్ రూంలు అధ్వానంగా మారాయి. సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ప్రహరీ గోడ కొన్ని చోట్ల కూలే దశలో ఉంది. వాటికి రక్షణగా ఏర్పాటు చేసిన సోలార్ వైరింగ్ విద్యుత్ సరఫరా లేదు డ్రైనేజీ బయటకు పోయేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పాఠశాల స్కూల్ బిల్డింగ్, వర్షపు నీటితో లీకవుతున్నాయి. మరుగుదొడ్ల ప్లంబింగ్ సైతం డ్యామేజ్‌లో ఉంది. పాఠశాలకు, కళాశాలకు ప్లే గ్రౌండ్‌లేదు. ఉన్నస్థలం పూర్తిగా పిచ్చి మొక్కలతో, చెట్లతో, గడ్డితో నిండిపోయింది. విద్యుత్ వైర్లు, నల్లాలు పాడై దర్శనమిస్తున్నాయి. రాత్రి వేళల్లో విద్యార్థులు నడిచేందుకు కళాశాల నుంచి పాఠశాల వరకు సీసీతో ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలి. మంచి నీటి బోరు మోటారు రిపేరులో ఉంది.

**సమస్యలు ఉన్న మాట వాస్తవమే..**

**కరుణ శ్రీ, ఎస్‌వో, ఇల్లంద కేజీబీవీ**



కేజీబీవీలో మొత్తం 280 మంది విద్యార్థినిలు చదువుతున్నారు. అందులో 6-10 తరగతి వరకు 180 మంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు 100 మంది చదువుతూ వసతి గృహంలోనే ఉంటున్నారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యల పై ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సమస్యలు ఉన్న మాట వాస్తవమే. దీని పై త్వరగా పరిష్కార మార్గాలు చూపితే అందరికీ మేలు జరుగుతుంది.

## మునిసిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి


మాట్లాడుతున్న యువరాజ్

నర్సంపేట, జూలై 27 : మునిసిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రావాల్సిన రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనెల యువరాజ్ డిమాండ్‌చేశారు. పట్టణంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీలో 180మంది దళిత, బలహీన వర్గాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారని, వీరంతా నెల జీతంపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. రెండు నెలలుగా వేతనాలురాక అప్పులుచేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపల్ అధికారులను అడిగితే ఎస్టీవోకు చెక్కులు రాశామని ప్రభుత్వమే డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అంటున్నారని పేర్కొన్నారు. ట్రెజరరీ ద్వారా కార్మికులకు వేతనాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్మికులు గ్లౌజులు, నూనె, సబ్బులు, సేఫ్టీ పరికరాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, అధ్యక్షుడు బొచ్చు భాస్కర్, ఉపాధ్యక్షుడు అలువాల రాజు, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల రవి, బీఆర్‌టీయూ నాయకుడు తడిగొప్పుల రణదీప్, రమేశ్, కుమార్ పాల్గొన్నారు.

## ఆరోగ్యాలపై నిర్లక్ష్యం తగదు


మడిపల్లిలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం

నెక్కొండ, జూలై 27 : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆరోగ్యంపై ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అనారోగ్యానికి గురైన వెంటనే వైద్యులను సంప్రదించాలని నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రహీలత స్వీర్ సూచించారు. ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ ఎన్ఐటీ ఆధ్వర్యంలో మండలంలోని మడిపల్లిలో శనివారం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వేడిచేసి చల్లార్చిన మంచినీటిని, వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 168 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ సుమన్, డాక్టర్ రాధారుక్మిణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ రంగిలాల్, సూపర్‌వైజర్ యాకస్వామి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

- దుగ్గొండి : మండలంలోని చలపర్తిలో శనివారం తిమ్మంపేట పల్లె దవాఖనా డాక్టర్ పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించగా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై పరీక్షలు చేసుకున్నారు. పరీక్షలు చేసుకున్న వారికి ఉచిత మందులు అందించారు. డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాల పరిశుభ్రతలు పాటించాలని సూచించారు. శిబిరంలో 68మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్‌ఎం బుజ్జమ్మ, కార్యదర్శి కావ్య ఆశాకార్యకర్త జయశ్రీలు పాల్గొన్నారు.
- ఖానాపురం: విద్యార్థులు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ జ్యోతి అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఐనపల్లిలోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు సీజన్ వ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.
- రాయపర్తి : వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ హారిక సూచించారు. శనివారం మండలంలోని వెంకటేశ్వపరల్లిలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్థులకు వైద్యపరీక్షలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రజలు జ్వరాల బారినపడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వైద్యుల సూచనలు పాటించి, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శ బత్తుల నర్సయ్య, సూపర్‌వైజర్ భీమా నాయక్, ఏఎన్‌ఎం రజిత, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, ఆశాలు పారిజాతం, సుమలత, లక్ష్మి పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న రాంకుమార్

వర్ధన్నపేట, జూలై 27 : సామాజిక సమస్యల పరిష్కారానికి జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఆగస్టు 7, 8, 9 తేదీల్లో ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో నిర్వహించనున్న సామాజిక చైతన్య దీక్షల కార్యక్రమాన్ని జిల్లాలోని మాల సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొల్లం రాంకుమార్, ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్ పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో ఆగస్టు మాసంలో నిర్వహించే హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో యూత్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, సాదు కుమారస్వామి, పనికిల శ్రీనివాస్, పోచంపల్లి కుమార్, ఎనమల్ల సాయిబాబు, మామిడి నాగయ్య, అంకేశ్వరపు శ్రవణ్‌కుమార్, తుప్పరి సురేష్, ఒగ్గుల కొమ్మాలు, పోషంపల్లి స్వామి, విజేందర్, ఈద రవి, అక్కలపెల్లి ఉప్పలయ్య, బండుగు బాలరాజ, పోషంపల్లి రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలపై దళిత సంఘాల ఆరోపణ అవాస్తవం


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

నర్సంపేట టౌన్, జూలై 27 : నర్సంపేట పట్టణంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన పెండ్యాల యాదగిరి, మండల శ్రీనివాస్ తదితరులపై కొందరు దళిత సంఘాల నాయకులు చేస్తున్న ఆరోపనలు అవాస్తవమని ముది రాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదగిరి, శ్రీనివాస్ లకు సంబంధించిన భూమికి తగిన ఆధారాలు ఉన్నప్పటికీ దళిత సంఘాలు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. బీసీ ముదిరాజ్‌లను అణగదొక్కాలని చూస్తే ఊరుకునేనిది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మనబోయిన అశోక్, మండల శ్రీనివాస్, శీలం చంద్రమోహన్, రవి, మల్లేశం పాల్గొన్నారు.

## కొమ్మాల నరసింహుడిని దర్శించుకున్న జడ్జి


ఆలయంలో పూజలు చేస్తున్న జడ్జి శిరీష

గీసుగొండ, జూలై 27 : కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని నర్సంపేట ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పి.శిరీష శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఊకల్ నాగేంద్రస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సముద్రాల సుదర్శనా చార్యులు, శ్రీహర్షాచార్యులు, కొమ్మాల ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు, ఫణి పాల్గొన్నారు. కాగా, నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఈఏ వెంకటేష్‌లు నరసింహస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న చాగంటి వెంకటయ్య

నర్సంపేట, జూలై 27 : గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. నర్సంపేటలో శనివారం సమావేశాన్ని కమ్మరి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులకు కనీసవేతనాలు ఉద్యోగ భద్రత కల్పించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీసవేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సౌరబ్‌రాజు, దార్ల రాము, కుమ్మరి పెద్దరాజు, బానోతు రాజేందర్, చిన్నపల్లి లత పాల్గొన్నారు.

## కార్పొరేషన్ల చైర్మన్‌లను కలిసిన నర్సయ్య


చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

పర్వతగిరి, జూలై 27 : ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల చైర్మన్లుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వారిని శనివారం తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యానాయక్‌లను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బూడిద రామ్మూర్తి, నిడుగొండ రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంకు నివాళి


కలాం చిత్ర పటానికి పూలమాల వేస్తున్న నాయకులు

చెన్నారావుపేట, జూలై 27 : మండలంలోని ఉప్పరపల్లిలో కలామ్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ బాషమీయా మాట్లాడుతూ యువత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరికి మధుకర్, రాజు, సమ్మెట భిక్షపతి, దీక్షిత్, రాజమణి, లత, షహీన్, ఆయేషా, రూపవతి తదితరలు పాల్గొన్నారు.

- దుగ్గొండి: మండలంలోని రేకంపల్లిలో అంబేడ్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు కొలుగూరి సుమంత్, జన్ను నితిన్, మగ్గం మురళిలు పాల్గొన్నారు.

## నల్లబెల్లం, పటిక పట్టివేత

నెక్కొండ, జూలై 27 : నెక్కొండ మండలం గొట్లకొండ శివారు దూద్య తండాలో అక్రమంగా నిలువ ఉంచిన పది క్వింటాళ్ల నల్లబెల్లం, పది కిలోల పటికను పట్టుకున్నట్లు ఎస్సై మహేందర్ శనివారం తెలిపారు. ఈ కేసులో బెల్లం విక్రయించిన, కొనుగోలు చేసిన నిందితులైన మాలి బాలాజీ, జాటోత్ భిక్షపతిలపై కేసు నమోదు చేశామన్నారు. గుడుంబా తయారుకు పాల్పడిన వ్యక్తులను జైలుకు పంపించడం ఖాయమన్నారు.

# ఐదేళ్ల తర్వాత డబ్బులు రికవరీ

**ఆధార్‌కార్డులో మార్పులు చేస్తానని కాజేసిన నిందితుడు**

**కేసు కోర్టులో ఉండగానే తిరిగి చెల్లింపు**


బాధితులకు రికవరీ అయిన డబ్బులు అందజేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 27 : ఆధార్ కార్డులో సవరణలు చేస్తానని చెప్పి ఓ వ్యక్తి ఐదేళ్ల క్రితం గ్రామస్థుల వద్ద డబ్బులు కాజేశాడు. విషయం గమనించిన బాధితులు కోర్టుకు వెళ్లారు. కేసు విచారణలో ఉండగానే నిందితుడు కాజేసిన డబ్బులను తిరిగి చెల్లించాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. 2019 జూలై మొదటి వారంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన వినయ్‌కుమార్ అనే వ్యక్తి స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నెమలిగొండ గ్రామానికి వచ్చాడు. అప్పటికి నూతన జిల్లాలు ఏర్పడినందున సర్పంచ్‌కు మాయమాటలు చెప్పి ఆధార్‌లో జిల్లా పేరును మార్చుతానంటూ జీపీలోనే అడ్డా ఏర్పాటు చేసుకున్నాడు. వారం రోజుల పాటు గ్రామంలోనే మకాం వేసి గ్రామస్థుల ఆధార్‌కార్డులను ల్యాప్‌టాప్‌లో నమోదు చేసుకున్నాడు. 295మంది బ్యాంకు ఖాతాల నుంచి రూ.600 నుంచి రూ.1000 వరకు కాజేశాడు. వారం రోజుల తరువాత బాధితులు బ్యాంకులకు వెళితే వారి ఖాతాల్లో డబ్బులు లేకపోవడంతో మోసం జరిగిందని గ్రహించారు. అప్పటికే నిందితుడు గ్రామం నుంచి పరారయ్యాడు. ఈ విషయమై సర్పంచ్, ఎంపీటీసీలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా అప్పటి సీఐ రాజిరెడ్డి కేసు నమోదు చేశారు. న్యాయం కోసం పలుమార్లు కోర్టుకు వెళ్లారు. కేసు విచారణలో ఉండగానే ఎలాగైనా డబ్బులు చెల్లించక తప్పదని భావించిన నిందితుడు తాను కాజేసిన రూ.1,80,000లను శనివారం కోర్టు ద్వారా మాజీ ఎంపీటీసీ పులి యాకయ్యకు అందించాడు. ఆయన డబ్బులు పోగొట్టుకున్న వారి జాబితాను గోడలపై అంటించి అందరినీ జీపీకి పిలిపించారు. లిస్టు ప్రకారం అందరికీ డబ్బులు అందించారు. ఐదేళ్లకైనా డబ్బులు వచ్చాయని బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంతాన పరిమితిని ఎత్తివేయాలి

వర్ధన్నపేట రూరల్, జూలై 27 : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉంటే పోటీ చేయొద్దనే నిబంధనను ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ఒక ప్రకటనలో కోరారు. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారిని కూడా పోటీ చేసేందుకు అనుమతించాలని తెలిపారు. రాష్ట్రంలోని మునిసిపల్ ఎన్నికల్లో సైతం ఇదే పరిమితిని తొలగించారనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీరాజ్ ఎన్నికల్లో నిబంధనలు లేకుండా చూడాలన్నారు.

## 'బదిలీలు, పదోన్నతులు లేక ఇబ్బందులకు గురవుతున్నాం'


ఫ్ల కార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

నెక్కొండ, జూలై 27 : తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విధులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు 11ఏళ్ల నుంచి పదోన్నతులు, బదిలీలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామంటూ నెక్కొండలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం భోజన విరామ సమయంలో ఫ్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఉదయశ్రీ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలను అందించామన్నారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టకపోవడంతో ఉపాధ్యాయులు మానసిక క్షోభకు గురవుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల సానుకూలతగా స్పందించకుంటే ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.